# దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ



ట్రైసైకిళ్ల పంపిణీలో జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉధయభాను

**పెనుగంచిప్రోలు, జనవరి 20 (ఆంధ్రప్రభ) :** జనసేన పార్టీ నాయకుడు బాధిత శంకర్ సేవల అభినందనీయమని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను అన్నారు. పెనుగంచి ప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామంలో జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ సుమారు రూ. 30 వేల రూపాయల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ట్రైసైకిల్స్ ను సామినేని ఉదయభాను అనిగండ్ల పాడు గ్రామానికి చెందిన దివ్యాంగులకు అందజేశారు. శాఖముడి చుక్కమ్మ, కోట ప్రభు కుమార్, నునావత్ కార్తీక్ లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జనసేన నాయకులు బాడిత శంకర్ మంచి సేవా స్వభావం ఉన్న వ్యక్తి అని అన్నారు.విజయవాడ పట్టణంలో కూడా ఇలాంటి సేవా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని తెలియజేశారు. జనసేన పార్టీ ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తుందని తెలిపారు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శంకరశెట్టి సాయిని కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా నాయకులు, జగ్గయ్యపేట నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వీర మహిళలు జనసైనికులు అభిమానులుపాల్గొన్నారు.

# పెట్టుబడులపై విద్యార్థులకు అవగాహన

**విజయవాడ జనవరి 20 ఆంధ్రప్రభ):** సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ ఇన్వెస్టర్స్ ప్రొటెక్షన్ ఫండ్ భారతదేశంలోని పెట్టుబడిదారులకు ఆర్థిక పెట్టుబడుల పట్ల అవగాహన కల్పించి ప్రోత్సహించు కార్యకలాపములు నిర్వహించుటకు నిర్దేశించిన సంస్థ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు పట్టణంలో విద్యార్థులకు పెట్టుబడి గురించి అవగాహన కలిగించు కార్యక్రమం నిర్వహించింది. ఈ అవగాహన సదస్సును సి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల, ఏలూరులో నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులకు ఆర్థిక పెట్టుబడుల పైన అవగాహన పెంపొందించుటపై దృష్టి సారించి, పెట్టుబడిదారులకు పెట్టుబడులకు సంబంధించి నిర్ణయాలు తీసుకునే సాధికారతను కలిగించటమే క ాక, పెట్టుబడి యొక్క ప్రధాన సూత్రాలను విద్యార్థులకు వివరించటం జరిగినది. ప్రధానంగా అందరికి అర్థం అయ్యే రీతిలో ఈ కార్యక్రమం తెలుగు బాష లో వక్తలు నిర్వహించటం వలన ప్రాంతీయ పెట్టుబడిదారులకు అత్యంత సులభంగా పెట్టుబడులు, డిపాజిటరీ సేవల ప్రాథమిక అంశాలు అర్థం చేసుకునే వీలు కలిగినది. ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరైనారు.

# ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నేత సురేష్



ఎంపీడీవోను సన్మానిస్తున్న సురేష్

**నందిగామ టౌన్, జనవరి 20 (ఆంధ్రప్రభ) :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జనసేన నాయకులు యర్రబడి సురేష్ ఎంపీడీవో శ్రీనివాసరావును సోమ వారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిం చారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నందిగామ మండలంలోని ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసైనికులందరూ బాధ్యత గా ఉంటూ ఆయా గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సమస్యలపై తక్షణమే స్పందించి అధికారుల దృష్టికి తీసుకువస్తామన్నారు.


**CHANGE OF NAME**

I, **NAGA RADHIKA SUNKARA** (maiden name) (old name), W/o J. Srinivasa Rao, D.No. 44-8-2, Narasaiah street, Gunadala, Machavaram, Vijayawada, NTR District, AP-520004. I have changed my name as JONNALAGADDA RADHIKA (New name). Hereafter my name is known as **JONNALAGADDA RADHIKA** (New name).

**CHANGE OF NAME**

I, **BATTU VIJAYA NAVARATNA KUMAR** (Old Name) S/o. BATTU AUGUSTIN, R/o. 74-18-6/1, OLD CHEKPOST AUTO NAGAR VIJAYAWADA, NTR Dist - 520007, A.P., India. Hence I have Changed My Name to BATTU NAVARATNA KUMAR, (New Name) hereafter My Name is Known As **BATTU NAVARATNA KUMAR** (New Name).


# పాఠశాల విద్యను బలోపేతం చేయాలి : డీఈవో సుబ్బారావు



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో సుబ్బారావు

**పాయకాపురం, జనవరి20(ఆంధ్రప్రభ) :** పాఠశాల విద్యను బలోపేతం చేయుటకు,జి. ఓ నెంబర్117 ను రద్దు చేయుట ,మోడల్ ప్రైమరీ పాఠశాలలను స్థాపించుట మొదలగు అంశములపై కమీషనర్, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్,కృష్ణా జోనల్ స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలోడి. ఈ. ఓ యూ. వి. సుబ్బారావు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన (బుధవారం) మధ్యాహ్నం గం. 2:30 ని.లకు,మారిస్ స్టెల్లా కళాశాల, బెంజ్ సర్కిల్ దగ్గర, సమావేశము జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.కే ఉమర్ ఆలీ, వివిధ కమిటీలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పి. ఈ. టీలు పాల్గొన్నారు.


**ST.ANN'S HOSPITAL, VIJAYAWADA**

TO WHOMSOEVER IT MAY CONCERN

This is for your kind information that St.Ann's Hospital, (American Hospital) D.No.38-1-28/2, Punnammathota, Vijayawada will be discarding inpatient files of **2014, UHID No.1 to 15242** within **15 days.**

Kindly Contact administrator for any enquiry and Clarification.

The Administrator, Cell : 94401 51383

St.Ann's Hospital, Vijayawada - 520002. A.N.T.R. Dist, AP.


# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## తిరువూరు ఎస్ఐ సత్యనారాయణ



విద్యార్థులకు టీషర్టులు, టోపీలు అందించిన ఎస్ఐ సత్యనారాయణ

**తిరువూరు, జనవరి 20(ఆంధ్రప్రభ) :** వాహనచోదకులు రహదారి భద్రతా నియమాలు పాటించాలని తిరువూరు ఎస్ఐ సత్యనారాయణ సూచించారు. స్థానిక వాహినీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూయువ కేంద్రం, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాహనం నడిపేటపుడు అన్యమనస్కంగా ఉండరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎస్ఐ సూచించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని, అతి వేగం అనర్థదాయకమని ఎస్ఐ వెల్లడించారు. ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థులకు టీ షర్టులు, టోపీలు అందజేశారు. వాహినీ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ వై కృష్ణ నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు బాబు, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలు ఐక్యంగా ఉండాలి



రేష్మకు నియామక పత్రాన్ని అందిస్తున్న షేక్ నాగూల్ మీరా

**పాయకాపురం, జనవరి 20 (ఆంధ్రప్రభ). :** ముస్లిం మినార్టీలందరు ఐక్యతగా ఉండాలని ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. కే. నాగుల్ మీరా అన్నారు.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో నూజివీడు ప్రాంతం నుంచి షేక్ రేష్మను ఆప్రాంత మహిళా ప్రధాన కార్యదర్శిగా షేక్ రేష్మ ను నియమిస్తూ నియామక పత్రాన్ని ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సాజిద్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ అజ్మతుల్లా, ఆజాద్ ముస్లిం కమిటీ నూజివీడు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు రెహనా,నూజివీడు నియోజకవర్గం ఆజాద్ ముస్లిం కమిటీ 23 వ డివిజన్ అధ్యక్షులు షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.


**శ్రీ శారదాంబ మహిళా కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్**

శివాజి కేఫ్ సెంటర్, సత్యనారాయణపురం, విజయవాడ-520011

ఫోన్: 0866 2533592, 2537107

**వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ అక్ట్, 2002 (నెంబర్ 54 ఆఫ్ 2002) క్రింద బ్యాంకు వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి కొరకు అమ్మకం నోటీసు.

ఏదైతే శ్రీ శారదాంబ మహిళా కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, సత్యనారాయణపురం, విజయవాడ, అధీకృత అధికారి "ఏది ఎక్కడ ఉన్నదో" మరియు "అది అక్కడే అలాగే" ఉంచి దాని యొక్క హక్కుల ప్రకారం లోన్ అకౌంట్ ప్రకారం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం బ్యాంకు వారికి బకాయి ఉన్న ఖర్చులకు /వడ్డీకి గాను, 24.02.2025 న దిగువ ఉదహరించిన ఆస్తిని అమ్మకం చేయడానికి నిర్ణయించినారు మరియు బ్యాంకు వారికి మీరు బకాయి పడిన మొత్తాన్ని అనగా రూ. 16,42,460/- (అక్షరాలా పదహారు లక్షల నలభై రెండు వేల నాలుగు వందల అర్వై రూపాయలు మాత్రము) 13.01.2025 తేది నాటికి మరియు 01.10.2024 నుండి వడ్డీ ప్లస్ ఇతర ఖర్చులు తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనారు గనుక బ్యాంకు వారి యొక్క ఆదేశాల ప్రకారం దిగువ సంతకందారుడు రూల్ 8 & 9 లోని నిబంధనలతో చదువుకోదగిన సెక్షన్ 13(4) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తిని అమ్మకం జరుగుచున్నది. ఈ అమ్మకం దిగువ సంతకందారునిచే బహిరంగ వేలం ద్వారా జరుగుచున్నది.

ఋణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా:

1) ఇళ్ళిపాళ్ళ జ్యోతి, భర్త : వెంకట సురేష్ కుమార్ (లేటు), డోర్ నెంబర్ 21-10/5-55, 1వ ఫ్లోర్, 3వ లైన్, టీచర్స్ కాలనీ, ముత్యాలంపాడు, సత్యనారాయణపురం, విజయవాడ-520011

హామీదారు పేరు మరియు చిరునామా:

గోపిశెట్టి సుజాత, భర్త : శ్రీనివాస్, డోర్ నెంబర్: 21-10-19/1, శ్రీనగర్ కాలనీ, 3వ లైన్, డ్రైనేజీ ఆఫీస్ దగ్గర, సత్యనారాయణపురం, విజయవాడ-520011.

**నిరర్థక ఆస్తిగా వర్గీకరించిన తేది.07-10-2024, డిమాండ్ నోటీసు తేది. 08.10.2024**

**స్థిరాస్తి వివరములు**

కృష్ణాజిల్లా, విజయవాడ సబ్‌రిజిస్ట్రీ, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్, ముత్యాలంపాడు, టీచర్స్ కాలనీ, విజయవాడ విలేజ్ పోర్షన్, ఆర్.ఎస్.నెం.142/2సి1, మునిసిపల్ వార్డ్, నెంబర్. 46, పాత అసిస్మెంట్ నెం. 18337/67ఎ, కొత్త అసిస్మెంట్ నెం.445709, డో.నెం.21-10/5-55, శ్రీనగర్ కాలనీ, 3వ లైన్, విజయవాడ, ముత్యాలంపాడు, విజయవాడ. 62 చదరపు గజముల నివాసన స్థలము అందులో గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్డ్ భవనము, ఇందుకు హద్దులు.

తూర్పు: సి.హెచ్.మధుసూధన రావు ఆస్తి ; దక్షిణం: కే.స్వర్ణలత ఆస్తి ; పడమర: మునిసిపల్ రోడ్ ; ఉత్తరం: జి.లక్ష్మి ఆస్తి

**రిజర్వు ధర: రూ. 32,07,000.00 ; ధరావత్తు : రూ. 3,20,700.00**

వేలం తేది మరియు సమయం: ది.24.02.2025 మధ్యాహ్నం 3.00 గంటలకు

వేలం జరుగు ప్రదేశం: శ్రీ శారదాంబ మహిళా కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, సత్యనారాయణపురం, విజయవాడ-520011.

ఎంక్యాంబరెన్స్ ఏదయినా ఉంటే: శ్రీ శారదాంబ మహిళా కోపరేటివ్ అర్బన్ బ్యాంకుకు అనుకూలముగా.

ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం: 22.01.2025 నుండి 22.02.2025 వరకు, ముందుగా బ్యాంకు వారి అనుమతితో మరియు బ్యాంకు పనివేళలలో.

బిడ్ /టెండర్ సమర్పించుటకు ఆఖరి తేది: 24.02.2025 న మధ్యాహ్నం 2.00 గంటల వరకు.

ముఖ్యసూచన: బ్యాంకు వారు నియమించిన అధీకృత అధికారికి, వేలం ద్వారానేగాక, ఈ క్రింద విధములలో ఏదైన విధముగా పైన పేర్కొన్న ఆస్తిని విక్రయించుటకు అధికారము కలదు.

ఎ) ఇదేతరహా సెక్యూర్ ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరత్రా ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తిగల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేద (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా కూడా ఆస్తిని విక్రయించవచ్చును.

చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంకు బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది. ఇతర వివరములు మరియు నిబంధనలకు క్రింద సంతకందారుని సంప్రదించగలరు.

స్థలం : విజయవాడ — సం/- అధీకృత అధికారి

తేదీ: 16.01.2025 — శ్రీ శారదాంబ మహిళా కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్



**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30 జనవరి, 2025**న మ॥**03.00**గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | పూణే తిలక్ రోడ్డు | 104242511208 | కంకిపాటి శివశంకర్ | తండ్రి బాలయ్య కంకిపాటి | ఫ్లాట్ నెం.503, ఎస్‌విఆర్ హోమ్స్, స్లేట్ స్కూల్ ఎదుట, పోరంకి (రూరల్) విష్ణుపురం కాలనీ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521137 | 20-09-2024 | 2,10,216.49 |
| 2. | పూణే తిలక్ రోడ్డు | 104242511210 | కంకిపాటి పరమేశ్వరి | తండ్రి వెంకటేశ్వర్‌రావు | ఫ్లాట్ నెం.503, ఎస్‌విఆర్ హోమ్స్, శ్రీనివాసం స్లేట్ స్కూల్ ఎదుట, పోరంకి (రూరల్) విష్ణుపురం కాలనీ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521137 | 20-09-2024 | 2,02,670.26 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్